

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2 జూన్ 2024 10 పేజీలు


# జన"సంద్రం"లా కాషాయమైన కొండగట్టు

- ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు
- అంజన్నను దర్శించుకున్న 2 లక్షలకు పైగా భక్తులు..







**సూర్య మల్యాల**

పెద్దహనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా మల్యాల మండలం కొండగట్టు అంజన్నఆలయ పరిసరాలన్నీ కాషాయమయంగా మారాయి శనివారం హనుమాన్ జయంతి కావడంతో కొండగట్టులో భక్తులు స్వాముల రద్దీ పెరిగింది..భక్తులు అంజన్న మాల ధారణ స్వాములు వివిధ జిల్లాలు రాష్ట్రాల నుండి నడకదారిలో కొంతమంది వాహనాల ద్వారా మరికొంతమంది భక్తులు అంజన్న మాల ధరించిన స్వాములు దాదాపు సుమారు 2 లక్షల పైగా వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు.. కొండగట్టుకు ఇరువైపులా జేఎన్టీ సమీపంలో ఒకవైపు పార్కింగ్ మరోవైపు గుట్ట కింద పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసిపంపిస్తున్నారు.తాకిడి ఎక్కువైంది. కోనేరులో స్వాములు స్నానాలు చేసి అనంతరం అంజన్న ను దర్శించుకునేందుకు క్యూలైన్లో భారీ ఎత్తున భక్తులు స్వాములు అంజన్న దర్శనం కోసం 4 గంటల సమయం పట్టింది. దర్శనం అనంతరం ప్రత్యేక గదులలో అంజన్న స్వాములు మాల విరమణ చేసుకుంటున్నారు.. 2లో..

### వానాకాలం సీజనల్ సమస్యల నియంత్రణకు

# పటిష్ట చర్యలు చేపట్టాలి

- నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జూన్ 25 నాటికి ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలి
- కలెక్టర్ ముజామిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వర్షాకాలం సీజనల్ సమస్యల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ ముజామిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి శనివారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో వచ్చే సీజనల్ సమస్యల (వివరాలు 2లో)



# భారీగా గంజాయి పట్టివేత




### ముగ్గురిపై కేసు నమోదు
### 70 కిలోల గంజాయి స్వాధీనం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు శనివారంనాడు బైపాస్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కారులో 70 కిలోల గంజాయి గుర్తించినట్లు కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. కారులో ఉన్న ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా (వివరాలు 2లో)



# సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిది

## -ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారి అధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొగ్గారపు దయా నంద్,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతలతో కలసి పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను వాసవి నిత్యాన్న సత్ర సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్



మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారు మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజే స్తున్నానని, ఆనాడు స్వర్గీయ కోటగిరి వెంకటేశం, ఏగిని మురళి ఆర్యవైశ్య సంఘానికి అందించిన కృషిని మరవలేనిదని అన్నారు. సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిదని,వారు సమాజసేవలో ముందుంటారన్నారు.ప్రభుత్వపరంగా ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, ఆర్యవైశ్య సంఘం నిత్యాన్న సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, ఫుడ్ కమిటీ చైర్మన్ బుస్స దశరథం, కోశాధికారి కట్కం కిషన్,కట్కం జనార్దన్,సభ్యులు దైత సతీష్, తదితర ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

### శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భగవాన్ శ్రీ హనుమాన్ జన్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకుని దేవాలయంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కి ఉదయం వేళ ప్రత్యేక అభిషేక, పూజా కార్యక్రమాలు వేద పండితులు శ్రీ తిరునగిరి చక్రధర స్వామి, విష్ణువర్ధనా చారి మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులతో దేవాలయ ప్రాంగణం కిటకిట లాడింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఇట్టి వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు చిందం నరసయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, బూట్ల కర్ణాకర్ , బైరి లక్ష్మయ్య , రాజేందర్ ,సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మృత్యుంజయం, చిందం అంజి, మల్లేశం లతోపాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు , మహిళలు, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ పదేళ్లుగా ధ్యాన ముద్రలోనే ఉన్నారు

### - డీసీసీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నరేంద్రమోడీ 2014 లో ప్రధాని పదవి చేపట్టినప్పటినుండీ అసలు భారతీయుల గోడు వినకుండా పది సంవత్సరాలు ధ్యాన ముద్రలో ఉన్నట్టుగానే ప్రవర్తించారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ ఎద్దేవా చేశారు.నరేంద్రమోడీ ఏ రోజు కూడా సామాన్య భారత ప్రజలు ఏం ఆశి స్తున్నారో వాళ్ళ అవసరాలేంటో వినకుండా పైగా చిత్ర విచిత్ర నిర్ణయాలు తీసుకుంటూ దేశప్రజలందరినీ కష్టపెడుతూ వచ్చారని దేశంలో నిరుద్యోగం విపరీత స్థాయికి చేరుకుంటున్నా, ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నా, మహిళలపై, దళితులపై అత్యాచారాలు పెరుగుతున్నా, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా, సైనిక స్థావరాలపై శత్రు మూకలు దాడులు చేస్తున్నా ధ్యాన ముద్రలో ఉన్నట్టుగానే ప్రవర్తించారని విమర్శించారు.

## కిట్స్ అధ్యాపకులు మహేందర్ రావుకి డాక్టరేట్ ప్రధానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ లో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు అర్షణపల్లి మహేందర్ రావుకు చైతన్య యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. మహేందర్ రావు ప్రొఫెసర్ దోమల సురేష్ పర్యవేక్షణలో " సింతేసిస్ అండ్ క్యారెక్టరీజషన్ అఫ్ పాలిమర్ మెటల్ కాంప్లెక్స్ హైబ్రిడ్ ఫోటో కాటలీస్ట్స్ ఫర్ డిగ్రాడేషన్ అఫ్ ఆర్గానిక్ పొల్యుటంట్స్" అనే అంశం మీద పరిశోధన నిర్వహించారు. ఆయన చేసిన పరిశోధనను సమర్పించిన పరిశోధన పత్రాలకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు చైతన్య డిమడ్ యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జగదీశ్వర్ తెలిపారు. మహేందర్ రావుకు డాక్టరేట్ రావడం పట్ల రిజిస్టర్ వి. రాజేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్, కళాశాల సెక్రటరీ వి. సతీష్ కుమార్ లు అభినందించారు.

## వెలిచాల యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని కొండగట్టు అంజన్న ఆల యానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సేవాసమితి నాయకుడు గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని షామియానాలు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వెలిచాల కుటుంబం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, ముఖ్యంగా మండుతున్న ఎండలతో భక్తులు ఇబ్బంది పడకుండా రాజేందర్ రావు ఆదేశాల మేరకు వెలిచాల సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గుమ్మడి రమేష్ వెల్లడించారు. గుమ్మడి రమేష్ తో పాటు జగిత్యాల జిల్లా మాలమహానాడు అధ్యక్షులు తరాల తిరుపతి, సేవా సమితి సభ్యులు, వెలిచాల రాజేందర్ రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**-వి. ప్రణవ్ బాబు సూర్య, హుజురాబాద్**



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జూన్ 2 కు తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుజురా బాద్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 10 సంవత్సరాల తరువాత ప్రజలు కోరుకున్న, ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. మీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, పదేళ్ల తర్వాత ప్రజా పాలన సాగుతుందని అన్నారు. తెలంగాణ వేడుకలు ప్రతి గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా జరుపుకోవాలని, ఉత్సవాల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు భాగస్వాముల్యు కావాలని ఆయన కోరారు.

## వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

వేధింపులు భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన చదువు వాసుదేవ రెడ్డి అదే గ్రామానికి చెందిన చదువు నరసింహారెడ్డి పాత పగలు మనసులో పెట్టుకొని ఎలాగైనా ఇబ్బందులు పెట్టాలని కోరుగంటి శారద, కోరుగంటి ఓదెలు, జునుతల మనోహర్ రెడ్డి, జునుతుల మంజుల, కోరుగంటి శంకర్ లు కలిసి కోరికంటి శారదను చదువు వాసుదేవ రెడ్డి శారీరకంగా వాడుకొని వివాహం చేసుకున్నందున రూ. 5 లక్షలు, 20 గుంటల భూమిని కోరుకంటి శారదకి ఇవ్వాలని కాగితం రాయించి వాసుదేవ రెడ్డితో బలవంతంగా సంతకం పెట్టించారు. ఎట్టి పరిస్థితిలోనైనా డబ్బులు, భూమి ఇవ్వాలని మానసికంగా వేదించారు. వీరి వేధింపులు భరించలేక వాసుదేవ రెడ్డి మే 25 న పురుగుల మందు త్రాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కై ఏకశిల ఆసుపత్రి హన్మకొండలో చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ శనివారం వాసుదేవ రెడ్డి మరణించాడు. తన తండ్రి చావుకు పై వారందరూ కారణమని మృతుని కుమారుడు చదువు వినయ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## వెలిచాలకు కృతజ్ఞతలు తెలిపిన ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు శ్రీరామనవమి రోజున ఇల్లందకుంట మండలంలో అపర భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానా నికి వచ్చి దర్శనం చేసుకొని స్వామివారికి 2 లక్షల విరాళం ఒడజేసినందుకు గాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జూన్ 4న అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలువాలని, మన కరీంనగర్ పార్లమెంట్ లో కూడా గెలిస్తే హుజురాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, అలాగే మరిన్ని నిధులతో దేవస్థానం ను కూడా అతి సుందరరంగా తీర్చి దిద్దుకోవచ్చని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి కావలసిన నిధులు తీసుకు రావడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.

## హనుమాన్ గుడిలో షిర్డీ సాయి భజన మండలి సత్సంగ్

**సూర్య, చొప్పదండి**



హనుమాన్ జయంతి సందర్భంగా షిర్డీసాయి భజనమండలి అధ్వర్యంలో పాత (పోస్టాఫీస్) హనుమాన్ దేవాలయ కమిటి ఆహ్వాన మేరకు షిర్డీసాయి భజన మండలి వారు సత్సంగ్ కార్యక్రమం నిర్వ హించారు.ఆంజనేయస్వామి జయంతి పూజా, భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో షిర్డీసాయి భజన మండలి సభ్యులు దండె రాజయ్య, పిట్టల రఘు, దండె లింగన్న, దూస రాము, పూదరి లస్మయ్య, నారాయణ, రాములు, మంచికట్ల విఠల్, దండె కొమురయ్య, చీకట్ల లచ్చయ్య, కొక్కుల మునిందర్, ప్రణీత్, కొత్తపెల్లి శ్రీనివాస్, చిలుకనూరి లక్ష్మిరాజం, దూస లక్ష్మినర్సయ్య, పిట్టల లచ్చన్న, గర్షకూర్తి కనుకయ్య, ఆలయ నిర్వహన కమిటి సభ్యులు కటుకం భూమయ్య, రేపాల అంజయ్య, నలుమాచు కాశీనాథం, ఆడేపు ప్రకాశం, రేపాల మునిందర్, తొడుపునూరి లక్ష్మయ్య, బొల్లం సాంబమూర్తి, ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్

## సైన్సెస్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలకు సంబంధించిన శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో మ్యాథమెటిక్స్ విభాగంలో అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న ఉషాభవాని కి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్గొండ పీహెచ్డీ పట్టాను ప్రధానం చేయడం జరిగిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయం గైడ్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పొందారని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్టులో వస్తున్న నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సరికొత్త పరిశోధనలు కూడా చేపట్టాలని సూచించారు .ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ విద్యార్థుల ప్రతిభకు తోడ్పడాలని కోరారు .అధ్యాపకురాలిగా 19 సంవత్సరాల విద్యాబోధన అనుభవం కలిగి ఉండి డాక్టరేట్ పట్టా పొందిన ఉష భవానిని హెచ్ యస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి గుర్రం శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ విభాగాధిపతులు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి పొన్నంకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు శంషాబాద్ ఎయిర్పోర్టులో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.వీరిలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, నాయకులు నూనె గోపాల్ రెడ్డి, దొంతి గోపి తదితర నాయకులతో కలిసి హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు అంజన్న చిత్రపటం, ప్రసాదం అందజేయడం జరిగింది.

# ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్క రించుకుని శనివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుభంద దేవాలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానములో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మన్యసూక్త పారాయణం, సుందరాకాండ పారాయణం తో శ్రీ స్వామివారికి అభిషేకం, హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానం ఆచరించిన తదుపరి స్థానిక దైవమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని, అనుభంద దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పక్షాన దేవస్థానం లోపల గల రాజ గోపురముల మద్యలో, దేవస్థానం ముందు, ప్రసాదం కౌంటర్స్ వద్ద, శ్రీ ఉగ్ర నారసింహ స్వామి వారి దేవస్థానం ముందు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వెనుక భాగంలో అలాగే గోదావరి నదిలో గల మంగళి గడ్డ ఘాట్ వద్ద తాగునీటి సౌకర్యం, గోదావరి నదిలో, దేవస్థానం ముందు లోపల చలువ పందిళ్ళు, భక్తుల సౌకర్యార్థం తొందరగా వెళ్లడానికి గాను ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానకార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, ఉపప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్



కిరణ్ ముఖ్య అర్చకులు నంభిశ్రీనివాసాచార్యులు, రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బీమా నామిని వివరాలు సేకరణ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో అంకతి రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి రైతు బీమా వివరాలను వ్యవ సాయ విస్తారణ అధికారి శనివారం పరి శీలించారు. నామిని మల్లవ్వ ఆధార్ కార్డ్ ,బ్యాంకు ఖాతా తదితర వివరాలను పరిశీలించి మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇన్సూరెన్స్ డబ్బులను అందించేందుకు ఉన్నతాధికారులకు పత్రాలను పంపనున్నట్లు ఏఈఓ హరీష్ తెలిపారు. సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న,గుమ్మల రమేష్, అరె రమేష్ మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి యువకుడు మృతి

**-కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్, ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య, రాయికల్**



మండలంలోని వడ్డెలింగపూర్ గ్రామా నికి చెందిన అనుపురం హరీష్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందాడు.కాగ బాధిత కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి వారు సానుభూతిని తెలియజేశారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.వీరి వెంట గ్రామ నాయకులు,ఆయా పార్టీల మండల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాకాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా గడ్డం సాయికృష్ణ నియామకం

**సూర్య కోరుట్ల**



కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన గడ్డం సాయికృష్ణను నియామిస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్ అందె మారుతి బాపూజీ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోరుట్ల పట్టణ ఎన్.ఎస్.యు.ఐ. కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న గడ్డం సాయికృష్ణ సేవలను గుర్తించి కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన గడ్డం సాయికృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి, జిల్లా సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్ అందె మారుతి బాపూజీ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్, నేమూరి భూమయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు .

## జంబి హనుమాన్ వద్ద ఎమ్మెల్సీ పూజలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని జంబి హను మాన్ ఆలయం వద్ద శనివారం కరీం నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆయన సతీమణి అహల్య దేవితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా అర్చకులు ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందించారు. కాగా జగిత్యాల పట్టణ నడిబొడ్డులో గల జంబి హనుమాన్ ప్రాంగణంలో ప్రతి హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా జంబి హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట కుమారుడు తాటిపర్తి రామచంద్ర రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, వార్డు నాయకులు చిపెల్లి రవీం దర్, మొగిలి గంగాధర్‌తో పాటు కమిటీ సభ్యులు, పలువురు నాయకులు ఉన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించిన జిల్లా వైశ్య నాయకులు పోచమల్ల ప్రవీణ్ కుమార్

**సూర్య మల్యాల**



జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి హను మాన్ పెద్ద జయంతి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అంతరాలయంలోని స్వామి వారికి శనివారం జిల్లా వైశ్య సంఘ నాయకుడు పోచమల్ల ప్రవీణ్ కుమార్ దంపతులు పట్టు వస్త్రాలు అందజేశారు. సికింద్రాబాద్ కు చెందిన నేత కార్మికులు వారం రోజుల నుండి మగ్గంపై ప్రత్యేకంగా నేసిన వస్త్రాలను స్థానిక హరిత హెూటల్ నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జయంతి సందర్భంగా స్వామివారికి వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం హనుమాన్ పెద్ద జయంతికి పట్టు వస్త్రాలు బహూకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాత్విక్, జయరాజ్, పురెళ్ళ సరోజ, రోషిని, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా తైదల లింగయ్య

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిర్మలా పూర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా తైదల లింగయ్య,ఉపాధ్యక్షులుగా తైదల శంకర్ లను శనివారం రోజు అంబేద్కర్ సంఘం సభ్యులు అంద రు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా నూతనంగా అధ్యక్షులుగా,ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తైదల లింగయ్య, తైదల శంకర్ లు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కి పాటు పడతామని మా నియమకానికి సహకరించిన సంఘ సభ్యులకు కృత్తతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



మండలంలోని కుమ్మరిపల్లి,భూపతిపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల కుటుం బాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరా మర్శించారు. కుమ్మరి పల్లె గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన సింగిల్విండో డైరెక్టర్ అంబాల ప్రతాపరెడ్డి పశువుల షెడ్డు పశుగ్రాసం అగ్ని ప్రమాదానికి గురవ్వగా,వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణా లను అడిగి తెలుసుకున్నారు.అలాగే భూపతిపూర్ గ్రామంలో రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ కటకం సులోచన రాజేశం తండ్రి రాజనర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మండల నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, మండల నాయకులు మండ రమేష్,ప్రసాద్,జగదీశ్వర్ రెడ్డి,రవీందర్, ఆరే శ్రీను, తలారి రాజేష్,లక్ష్మీపతిరావు,భూమన్న,తిరుపతి బత్తిని నాగరాజ్, రాజీవ్, భూపతిపూర్ తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,యూత్ నాయకులు సాగర్, విష్ణు,హరీష్,జీవన్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మగౌరవం ఇప్పుడు గుర్తొచ్చిందా?

**-1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర గీతం సంగీతం కూర్పు పైనా,రాష్ట్ర చిహ్నంమార్పు చేర్పులపైన విమర్శలు చేస్తున్న కొందరు మేధావులకు ఆత్మ గౌరవం ఇప్పుడు గుర్తొచ్చిందా అని 1969 తెలం గాణ ఉద్యమకారుల సంఘ జిల్లా అధ్య క్షుడు, న్యాయ వాది హరి ఆశోక్ కుమార్ ప్రశ్నించారు. శనివారం ఆయన జగిత్యాల జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ అశేష తెలంగాణ ప్రజల ఆత్మగౌ రవం కోసం రాష్ట్ర గీతం ప్రకటించాలని గత పదేళ్ళుగా ఎన్నడూ కోరని ఈ మేధావులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలను విమర్శిం చడము సమంజసమేనా?వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలి కారు.కాకతీయుల స్వాగత తోరణం ,చార్మినార్ తెలంగాణ సమాజానికి పాక్షిక ప్రతిభింబాలే కానీ పరిపూర్ణం కానేరవ న్నారు.చెరువులు తవ్వించి, నీటి వసతులు కల్పించినంత మాత్రాన దయా ప్రభువులు కారని,సమ్మక్క, సారక్కను హతమార్చిన రక్తచరిత్ర కూడా వారిదేన న్నారు.నిజాం పరి పాలన మొత్తం నియంతృత్వ,దౌర్జన్యాలతో కూడినదేనని వారు మరచి పోయారా? గత దశాబ్ద కాలంగా నోరు తెరవని వారు వ్యూహాత్మక వైఖరిని అవలంబించి ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గౌరవ,మర్యాదల గురించి మాట్లాడితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన మాలాంటి తెలంగాణ వాదులం చింతిస్తు న్నామన్నారు.జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెలముల ప్రకాష్ రావు,జనార్దన్, నర్సయ్య,పబ్బా శివానందం,తదితరులున్నారు.

## ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

**-హనుమాన్ చాలీసా పారాయణం చేసిన అర్చకులు, భక్తులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మా పూర్, తిమ్మాపూర్ తండా, యమా పూర్,ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్ది పూర్ ,మూలరాం పూర్ ,ఎర్దండీ, కోమటి కొండాపూర్ ,కోజన్ కోత్తుర్, వర్షకోండ, కేశాపుర్, డబ్బ,ఎర్రాపుర్, అమ్మకపెట్ గ్రామాలలోని అంజనేయస్వామీ అలయ లలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామాలలోని ఆంజనేయ స్వామి, శ్రీ సీతారాముల ఆలయాలలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుని హనుమాన్ చాలీ సా పారా యణం, హనుమాన్ దండకము పారయణం చేసి ప్రత్యేక పూజ లు నిర్వ హించారు అర్చకులు అర్చనలు తదితర పూజలను నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 2 జూన్ 2024


# సింగరేణి సీఎండీ బలరామ్‌కు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

**-సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూ కరణ**
**-ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ కు జాతీయ స్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తరఫున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపి న చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని,



బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024ను" బహుకరించడం జరిగింది. అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుంచి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర, డీజీఎం(ఐఈ) సిహెచ్ సీతారాం బాబు, ట్రిపుల్ ఐఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరాం ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## ఆర్జీ-3 అండ్ ఏపిఎ ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**






తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆర్జీ-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, ఏపీఏ ఏరియా ఇంచార్జీ జీ.ఎం బి.సత్యనారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో కొత్తగూ డెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి-1 ప్రాజెక్ట్ నుండి డిప్యూటీ మేనేజర్ డి.రాములు, ఏఎల్ పి నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రఘువంశీ లు ఎంపికయ్యారని వారిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయిలో ఓసీపీ-2 ప్రాజెక్ట్ నుండి ఎక్స్ ప్లోసివ్ క్యారియర్ ఎన్.అమరేందర్ రెడ్డి, ఏ ఎల్ పి గని నుంచి మల్టీ జాబ్ వర్కర్ టి. విజయ్ లు ఎంపిక కావడం జరిగిందని వారిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతోందని వారు తెలిపారు.

## ఆర్జీ-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి 94 శాతం

**-అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా బొగ్గు ఉత్పత్తి 96 శాతం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మే నెలలో ఆర్జీ-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి 94 శాతం మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా బొగ్గు ఉత్పత్తి 96 శాతం సాధించడం జరిగిందని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ ఇంఛార్జి జీఎం బి.సత్యనారాయణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా వివరాలను ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియచేసారు. ఈ సందర్భంగాఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ మే నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.48 లక్షల టన్నులకు గాను 5.16 లక్షల టన్నులు అనగా 94 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు నిర్దేశించిన ఓ.బి (మట్టి) 31.30 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 30.67 క్యూబిక్ మీటర్లు అనగా 98 శాతం మట్టి ని వెలికి తీయడం జరిగిందని, మరియు 7.66 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.ఎ.పి.ఎ ఇంఛార్జి జి.ఎం బి. సత్య నారాయణ మాట్లాడుతూ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా మే నెలకు నిర్దేశించిన 0.92 లక్షల టన్నులకు గాను 0.88 లక్షల టన్నులు అనగా 96 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు 0.87 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.

## అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



హనుమాన్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీరామ భక్త అభయాంజనేయ స్వామి మరియు శివ పంచాయతన సరస్వతి అమ్మవారి దేవాలయంలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీ.వి శ్యాంప్రసాద్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయితేజ**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి తేజ విద్యార్థి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి పాఠశాలలో ఉన్న సమస్యలను తీర్చి,అసంపూ ర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయితేజ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, కళాశాల అభివృద్ధి చేయాలని అన్నారు. రంగాపూర్ పాఠశాల కాంపౌండ్ గోడ మరియు అబ్బాయిలకు వాష్ రూమ్స్ నిర్మించాలని,అదే విధంగా నిమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ భవనాన్ని తొలగించాలి వివిధ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్‌నిర్మించాలని అన్నారు. ఈ పాఠశాలలకు కాంపౌండ్ వాల్ లేని కారణంగా విద్యార్థులు కుక్కకాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి సమస్యలను పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థి సమస్యలు తీర్చకపోతే 2000 మంది విద్యార్థులతో భారీ ధర్నా ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రతిఒక్క పాఠశాల, కళాశాలలో ఉన్నటువంటి సమస్యల పైన పోరాటం చేస్తామని సూచించారు. జిల్లా విద్యార్థి నాయకులు ఆనంద్ శ్రీధర్ వేణు ఆదిత్య అనిల్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కుటుంబ సభ్యుల సన్మానం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మొదటిసారిగా గోదావరిఖని పర్యటనలో భాగంగా సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఇంటికి రావడం జరిగింది కూనంనేని సదానందం విజయ కుటుంబ సభ్యులు వారిని సాధారంగా ఆహ్వానించారు శాలువాతో సత్కరించారు. అనంతరం పెద్దపల్లి జిల్లాలో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణానికి సంబంధించి చర్చించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**-ఎంపీడీఓ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కు ప్రధానోపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు కలిసి సమన్వయముతో పనిచేయాలని పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పెద్దపల్లి లోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఈ నెల 3వ తేది నుండి జరుగు బడిబాట కార్యక్రమం లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ మాట్లాడుతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల తో పాటు యూనిఫామ్ లు పంపిణికి సిద్దంగా ఉన్నాయని తెలియజేశాడు. ఈ కార్యక్రమం లో అప్పన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఏపీఎం సంపత్ తో పాటు సీఆర్పీలు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్ లు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లో పలు ఆలయాల్లో శనివారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహంకు అభిషేక పూజలు ,హనుమాన్ మాల దారుల రామనామ స్మరణతో వేద పండితుల మంత్రోచ్చారణ తో వైభవంగా పూజలు నిర్వహించారు.మండలంలోని, పెద్దకల్వల గ్రామం లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజనేయ స్వామి దేవాలయలల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కరెంగుల రమేష్, మాజీ ఉప సర్పంచ్ సంతోష్, గురు స్వామి వడ్నాల రమేష్, మాలధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలలు

**సూర్య ముత్తారం**



ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు. ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైదంబండ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో ముత్తారం మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం - ప్రేమలత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి జ్ఞాపికను అందించిన మైదంబండ హనుమాన్ భక్తులు. ముత్తారం మండలంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని సదానందం తెలిపారు.

## హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**- రామనామ స్మరణతో మారు మ్రోగిన ఆలయాలు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



హనుమాన్ జన్మదినం సందర్భంగా మండలంలోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉదయము నుండి స్వామివారికి పంచామృతాలు, పూలాభిషేకం, పాలాభిషేకం, అర్చనలు, అభిషేకాలు, హెూమాలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెగడపల్లి లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హనుమాన్ జన్మదిన స్థానిక ఆలయ పూజారి వల్లూరి మహేష్ శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ధర్మచార్యులు నరేడ్ల సదయ్య వెంకటేశ్వర స్వామి కంకణాలు కుంకుమ పుస్తక ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఆలయాల్లో పురోహితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# వానాకాలం పంట సీజన్ కోసం అదనంగా 50 శాతం విత్తనాల స్టాక్

## -నకిలీ విత్తనాల విక్రయాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## -సందేహాల నివృత్తి కోసం కాల్ సెంటర్ నెంబర్ 9573951060..

## -కలెక్టర్ ముజామిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే వానాకాలం పంట సీజన్ కు మన జిల్లాలో సమృద్ధిగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల పంటలకు సంబంధించి విత్తనాల స్టాక్ డీలర్ల వద్ద ఉందని, రైతులు అనవసరపు ఆందోళనలు చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం వానాకాలం విత్తనాల లభ్యతను వివరిస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వచ్చే వానాకాలం పంటకు ఎక్కడా విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 353 విత్తన డీలర్ల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న లక్షా 55 వేల 496 మంది రైతులకు 2 లక్షల 77 వేల 720 ఎకరాల సాగు భూమి ఉందని, వీటిలో 2 లక్షల 8 వేల ఎకరాలలో వరి పంట, 60 వేల ఎకరాలలో పత్తి పంట, 12 వేల ఎకరాలలో కూరగాయలు పండ్లు ఇతర పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రతి పంటకు సంబంధించి అవసరానికి మించి 50 శాతం అదనంగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా విత్తనాల కొరత లేదని తెలిపారు. రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న పంటలు వారు వినియోగిస్తున్న విత్తనాలపై వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే నిర్వహించి, సదరు విత్తనాలు సమీప విత్తన డీలర్ల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బీజి3 వంటి పత్తి విత్తనాలను నిషేధించడం జరిగిందని ఎవరైనా ఈ విత్తనాలు విక్రయిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు శాఖ సహకారంతో నకిలీ విత్తనాల విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, విత్తనాల లభ్యతపై రైతులకు ఉన్న అపోహలు తొలగించేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, రైతులకు అపోహలు సందేహాలు ఉంటే కాల్ సెంటర్ నెంబర్ 9573951060 కు ఫోన్ చేయాలని కలెక్టర్ కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అబద్ధపు ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో ఎక్కడా విత్తనాల కొరత లేదని , రైతులకు అవసరమైన విత్తనాలు సకాలంలో సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, రైతులు ప్రభుత్వం గుర్తించిన సర్టిఫైడ్ డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని , విడిగా ఎక్కడా విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కల్తీ విత్తనాలను రాకుండా అంతర్ జిల్లా అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టు రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపల్ పనులలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై తగిన చర్యలు తీసుకొని కాంట్రాక్టు రద్దుచేసి కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ వడ్లూరి గంగరాజు డిమాండ్ చేశారు. బిజెపి నాయకులకు ఖబర్దార్ చొప్పదండి పట్టణంలో దురదృష్ట వశత్తు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదలకు చొప్పదండి మున్సిపాలిటీ వారిని ఉద్దేశపూర్వకంగా నిందారోపణ చేయడం వారి అవివేకానికి అవగాహన రాహిత్యానికి అద్దం పడుతుందని అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా కాంట్రాక్టర్ ఆ వ్యవస్థను నిర్వహిస్తారని వాళ్లు తగిన జాగ్రత్తలు, సూచికలు ఏర్పాటు చేసి పనులు నిర్వహించాల్సిందిగా వారి కాంట్రాక్ట్ అగ్రిమెంట్లో క్లుప్తంగా ఉంటుందన్నారు. అలాగే దీనిని పర్యవేక్షించే బాధ్యత పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ది అని తెలిపారు. ఇది ఇలా ఉండగా చొప్పదండి మున్సిపాలిటీని ఉద్దేశపూర్వకంగా బదనాం చేసే ప్రయత్నం కొంతమంది బిజెపి నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులను సస్పెండ్ చేస్తూ కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేస్తూ వారి కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని గంగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య చిగురుమామిడి**



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి రావడంతో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు తరలివెల్లి ఘనంగా స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షాబొద్దీన్, నాయకులు అందే సురేష్, ఠాకూర్ దిలీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో శనివారం పెట్రోలింగ్ ముగించుకొని నర్సింగాపూర్ గ్రామానికి వస్తుండగా గ్రామ శివారులో రెండు ఇసుక ట్రాక్టర్లు ఎదురుపడ్డాయి. డ్రైవర్, ఓనర్ బండారి రమేష్, ఐలవేణి అనిల్ లు ఎలాంటి ఆధారాలు లేకుండా దొంగతనంగా అక్రమంగా ఇసుకను జమ్మికుంట పట్టణంలో ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నామని పోలీసులకు తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడమైనదని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి నాయకులు పోటీకి సిద్ధం కావాలి

**సూర్య కోరుట్ల**



తెలంగాణ రాష్ట్రంలోరానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి టిడిపి నాయకులు సిద్ధంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు శుక్రవారం హైదరాబాదులో తన నివాసంలో తెలంగాణలోని ముఖ్య నాయకులతో టిడిపి అధినేత చంద్రబాబు సమావేశం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ని ఘనంగా సన్మానించారు. తెలంగాణలో పార్టీ పోటీ చేయకపోవడానికి గల కారణాలు వివరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు ప్రజలకు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని ఇకనుంచి తెలంగాణ రాజకీయాలకు సమయం కేటాయిస్తానని పార్టీ నేతలతో బాబు స్పష్టం చేశారని రాబోయే స్థానిక ఎన్నికలలో టిడిపి పోటీ చేస్తుందని నేతలు సిద్ధం కావాలని త్వరలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమిస్తానని తెలుగుజాతి ఉన్నంతవరకు రెండు తెలుగు రాష్ట్రాలలో టిడిపి పార్టీ ఉంటుందని బాబు స్పష్టం చేశా రణి ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి తాను పార్టీకి చేసిన సేవలను, పేపర్ క్లిప్పింగు ఆల్బమ్ను చంద్రబాబుకు అందజేశారు.

## యువకుని ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అహల్య నగర్ లో నివాసం ఉంటున్న ముగ్ధంపురం అనిల్ కుమార్ (33) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసు కున్నట్లు కాలనీవాసులు తెలిపారు. హుజురాబాద్ లోని ఒక దుకాణంలో పనిచేస్తున్న అనిల్ కుటుంబ కలహాలతో క్షణికావేశంలో గత రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కరీంనగర్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె కలరు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్పందన అనాధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



కొమ్మిడి రాకేష్ రెడ్డి - మంజుల దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా జమ్మికుంట స్పందన అనాధ శరణాలయంలో పోతరవేన సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్, మేకల శ్రావణ్, పోతరవేన అనిల్, మర్రి అజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో స్టార్ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీ లో స్టార్ ప్రైమరీ స్కూల్ ప్రారంభం కాబోతుంది. నర్సరీ నుండి 7 వ తరగతి వరకు విద్యను అందించబోతున్నారు. భవిష్యత్తు కార్య చరణ దృశ్య ఇప్పటి నుంచే విద్యార్థులకు సెంట్రల్ మరియు స్టేట్ ప్రభుత్వ పాఠశాలలో సైనిక్,మిలిటరీ,నవోదయ, స్పోర్ట్స్ స్కూల్ లాంటి వాటిలో అడ్మిషన్‌కి సంబంధించినటువంటి ప్రవేశ పరీక్ష శిక్షణ కూడా అందించబోతున్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఆధ్వర్యంలో, అతి తక్కువ ఫీజులో నాణ్యమైన విద్యను అందిస్తామని కరెస్పాండెంట్ సాఫురా ఇఫ్ఫాత్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9885553102 ఈ నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో ప్రతి గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు ఉదయం ఆంజనేయునికి పాలతో అభిషేకం చేయగా అనంతరం హెూమం నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం భోజనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హనుమాన్ దీక్ష స్వములు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**-సిఐ వెంకటేశ్వర్లు**

**సూర్య కోనరావుపేట**



నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్,సీడ్స్ షాప్ లను ఎస్సై ఆంజనేయులుతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా షాప్స్ లలో పత్తి,వరి,విత్తనాల నిల్వలను , స్టాక్ రికార్డులను పరిశీలించారు. విత్తనాలను కొనుక్కునే రైతులు ఖచ్చితంగా బిల్లు రశీదులను తీసుకోవాలని సూచించారు. డీలర్లు నాణ్యమైన కంపనీ విత్తనాలనే రైతులకు విక్రయించాలని సూచించారు.

## జీతాలు చెల్లించండి మహా ప్రభో.....

**-పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలలుగా అందని జీతాలు..**

**-గ్రామపంచాయతీ ఈవో కు వినతి పత్రం అందజేత..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో గత నాలుగు నెలల నుండి పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని సమ్మె బాట పట్టారు. గ్రామపంచాయతీ ఈవో అశోక్ కుమారు కు పారిశుద్ధ కార్మికులు తమకు రావాల్సిన ఆరు నెలల జీతాలు ఇవ్వాలని శనివారం వినతి పత్రం సమర్పించారు. తమ కుటుంబాల పోషణ కష్టతరమైందని తినడానికి తిండి లేక ఉపవాసం ఉంటున్నామని అయినా గ్రామపంచాయతీ అధికారులు, ఎంపీడీవో కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తమకు జీతాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కానీ అధికారులు తమకు నోటీసులు ఇచ్చి విధుల్లో చేరకుంటే సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. పారిశుద్ధ కార్మికులు మాత్రం జీతాలు ఇచ్చిన వెంటనే తాము విధులలో చేరుతామని కరాకండిగా పంచాయతీ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరిగేల బిక్షపతి,టేకుమల్ల రవి. ,ఎర్రోళ్ల సకులవ్వ ,ఎల్లం గారి లక్ష్మి , తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అంగన్వాడీలు పునః ప్రారంభం

**-జిల్లావ్యాప్తంగా 587 అంగన్వాడీ కేంద్రాలు**
**-జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి అంగన్వాడీలో పునః ప్రారంభం అయ్యాయని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ మే ఒకటో తారీకు నుంచి మే 31 వరకు అంగన్వాడి కేంద్రాలలో ఒక పూట బడి నిర్వహిస్తూ ఆయాకు 15 రోజులు టీచర్కు 15 రోజులు చొప్పున సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. ఆయా సెలవుల్లో ఉన్నప్పుడు టీచర్ సెలవులో ఉన్నప్పుడు ఆయాతో విధులు నిర్వహింపచేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా పెరుగుదల పర్యవేక్షణ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా జిల్లాలోని



అంగన్వాడీ టీచర్ల తో సెక్టార్ మీటింగ్ నిర్వహించిన లక్ష్మీరాజం అంగన్వాడీ టీచర్లకి ఓరియంటేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్వాడి బడిబాట, కుటుంబ సర్వే పెరుగుదల పర్యవేక్షణ ,పూర్వ ప్రాథమిక విద్య, పాలు,గుడ్లు, బియ్యం,పప్పు,నూనె,పోపు దినుసులు,కు రుకురే,బాలామృతం, నిలువల పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో స్థానిక వైద్యాధికారి దీప్తి పాల్గొని మహిళలకు సంబంధించి వస్తున్నటువంటి గర్భాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే జీవనశైలి వ్యాధులు బిపి, షుగర్ లాంటివి ఏ విధంగా నియంత్రించుకోవాలి, మంచి ఆహార పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలి అనే విషయం గురించి కూలంకషంగా వివరించడం జరిగిందని వెల్లడించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల నిష్పత్తి పెంచడానికి, సంస్థాగత డెలివరీలు పెంచడానికి, త్రైమాసిక పరీక్షలు చేయించుకోవడం గురించి అంగన్వాడీ టీచర్లకు వివరించడం జరిగిందని ఆయన వెల్లడించారు. చెక్కపల్లి లో జరిగిన కార్యక్రమం లో సూపర్వైజర్ నిర్మల, సిరిసిల్ల ప్రాజెక్టులోని తంగళ్ళపల్లిలో జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ అలేఖ్య, మెడికల్ ఆఫీసర్ దీప్తి ,సూపర్వైజర్ సుస్మిత, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, జండర్ స్పెషలిస్ట్ దేవిక తదితరులు పాల్గొన్నారు.

## కోతులతో జనం పరేషాన్.....

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**- సమస్యను పరిష్కారించాలని అధికారులకు వేడుకోలు..**

**సూర్య గంభీరావుపేట**



అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాలకు చేరడంతో జనాలు నానా ఇబ్బందులు పడుతున్నా రు. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు గ్రామాలలో చాలా రోజులుగా కోతులు ఇళ్లు, రోడ్ల వెంబడి విచ్చలవిడి గా తిరుగుతూ వృద్ధులను, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, తమ ఇళ్లపై ఏవైనా ఆరబెడితే క్షణాల్లో మాయం చేస్తున్నాయని, చిందరవందరగా చేస్తున్నాయని వాపోతున్నా రు.ఆయా కాలనీల్లో గుంపులుగా సంచరిస్తున్నాయని, అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సహకార సంఘాలకు ఎన్నికల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అన్ని సహకార సంఘాల కార్యవర్గం లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అథారిటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వివిధ సహకార సంఘాల ఫంక్షనల్ రిజిస్ట్రార్లు త్వరితగతిన ఎన్నికల ప్రతిపాదనలు రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అథారిటీ హైదరాబాద్ కు పంపించాలని కోరారు.ప్రస్తుతం జిల్లాలో సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికలు ఈ నెల 6న జరగనుండగా, సుమారు 6177 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కోబోతున్నారని వెల్లడించారు. జూన్ నెలలో అన్నపూర్ణ మహిళా కంజుమర్ స్టోర్స్ సిరిసిల్ల, తోపాటు సర్దాపూర్లోని 17వ బెటాలియన్ ఉద్యోగుల పరపతి సంఘం ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు బుద్ధ నాయుడు తెలిపారు.ఇప్పటికే జిల్లాలోని 86 మత్స్య సహకార సంఘాలకు, జిల్లా మత్స్య సహకార ఫెడరేషన్ లిమిటెడ్ ఎన్నికలు పూర్తి చేశామన్న ఆయన, గొర్రెల పెంపక దారులు, గీత కార్మికుల సహకార సంఘాలకు సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు వారి సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అథారిటీ హైదరాబాద్ గారికి సమర్పించాలని తన ప్రకటనలో కోరారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం ప్రభుత్వ విప్, వేముల వాడ శాసనస భ్యు లు ఆది శ్రీనివాస్ దర్శించుకు న్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పరమేశ్వరుని చల్లని చూపు ప్రజలందరిపై ఉండి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ ,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పాత లక్ష్మి, కనికరపు రాకేష్, ధర్మపురి శ్రీనివాస్, సాయి తదితరులు ఉన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**-ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న జూనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మందాటి శ్రీశైలం ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరవ్వడం లేదు. గత మార్చి 30వ తేదీ నుంచి విధులకు హాజరు కానీ శ్రీశైలం పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు జిల్లా కలెక్టర్కు నివేదించారు. ఈ మేరకు కలెక్టర్ అనురాగ్ జయంతి జూనియర్ అసిస్టెంట్ మందాటి శ్రీశైలం పై సస్పెన్షన్ వేటు వేశారు.

## వృద్దులకు పండ్లు, బ్రేడ్ల పంపిణి

**- బీసీ ఉద్యమ రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలు..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున బీసీ ఉద్యమ రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకల ను కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు, పర్శ హన్మాండ్లు జన్మదినం సందర్భంగా మా అనాధ (అబాగ్యుల )వృద్ధాశ్రమం లోవృద్ధులకు పండ్లు,బ్రేడ్ పాకెట్స్ పంపిణిచేశారు,ఈ సందర్భంగా బీసీనాయకులు బట్టుప్రవీణ్,పెరిమెల్లిరమేష్, ఎలుకరాజు లుమాట్లాడుతూ ముందుగా పర్శ హన్మాండ్లు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, బీసీ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం గత మూడు దశబ్దాలుగా ఉద్యమిస్తున్న నాయకుడు పర్శ హన్మాండ్లు అని అన్నారు. బడుగుల కోసం పర్శ హన్మాండ్లు అనేక త్యాగాలు చేశారని రెండు సార్లు జైలు జీవితం గడిపిన చరిత్ర కూడా ఆయనకే దక్కుతదని అన్నారు. మంచికి మారుపేరు అని ఆపదలో ఆదుకునే తత్వమున్న హన్మాండ్లన్న ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు, నాయకులు బట్టు ప్రవీణ్, నరేష్ చారి, ఎలుక రాజు, కడారి మహేష్, పెరిమెల్లి రమేష్, సురేష్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేణు

**- పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘన సన్మానం**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేము లవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియ ర్ జర్నలిస్టు వొద్యాల వేణు శుక్రవారం రాత్రి జగిత్యాల డిఎస్పీ దురి శేటి రఘుచందర్ జన్మదిన వేడుకల ను పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాన్ని అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళపల్లి మండల కేంద్రం లో బీసీ ఉద్యమ రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు, పర్శ హన్మాండ్లు జన్మదినం సందర్భం గా పద్మ నగర్ లోని లగిశెట్టి వృద్ధాశ్రమం లోవృద్ధులకు పండ్లు,బ్రేడ్స్ పాకెట్స్ పంపిణిచేశారు,ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కందుకూరి రామ గౌడ్ మాట్లాడుతూ ముందుగా పర్శ హన్మాండ్లు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, బీసీ మరియు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం గత మూడు దశబ్దాలుగా ఉద్యమిస్తున్న నాయకుడు పర్శ హన్మాండ్లు అని అన్నారు, బడుగుల కోసం పర్శ హన్మాండ్లు అనేక త్యాగాలు చేశారని రెండు సార్లు జైలు జీవితం గడిపిన చరిత్ర కూడా ఆయనకే దక్కుతదని అన్నారు, మంచికి మారుపేరు అని ఆపదలో ఆదుకునే తత్వము న్న హన్మాండ్లన్న ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు, నాయకులు కందుకూరి రామ గౌడ్ తో పాటు భిక్షపతి, నరేశ్, సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుగడ్డ హనుమాన్ ఆలయంలో ఘనంగా హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో గల శ్రీ హనుమాన్ దేవాలయంలో అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ పెద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 12 గంటలకు భక్తులకు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం సాయంత్రం 7 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణాన్ని అధికసంఖ్యలో విచ్చేసిన భక్తులందరి సమక్షంలో నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజే శారు. ఈ సందర్భంగా అభ్యుదయ సంఘం అధ్యక్షులు దైత కుమార్ మాట్లా డుతూ శ్రీ హనుమాన్ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,కృష్ణ భగవానుడు, వాసవి మాత, రాజరాజేశ్వర స్వామి, ఉప్పుగడ్డ హనుమాన్ స్వామి వారి కృపాక టాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అభ్యుద య సంఘం అధ్యక్షులు దైత కుమార్ తో పాటుగా ప్రధాన కార్యదర్శి మంచాల మహేష్, కోశాధికారి మంచాల నాగరాజు, ముఖ్య సలహాదారు మంచాల హరిబాబు,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ నరాల శేఖర్,తదితర అభ్యుదయ సంఘం కార్యవర్గ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఎస్సై

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాలు సంబంధిత వివరాలు నమోదు చేసే రికార్డులను పరిశీలించారు. అనంతరం షాపులో ఉన్న సీడ్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించి రైతులకు అండగా నిలవాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సింగరేణిలో రూ.వేలకోట్ల దోపిడీకి పాల్పడిన మాజీ సీఅండ్ఎండి

**-తెలంగాణ ధనిక రాష్ట్రమా లేక అప్పుల, పేద రాష్ట్రమా అర్థం కాని పరిస్థితి**

**-రాబోయే ఎన్నికల్లో సిపిఐ ఒంటరిగా పోటీ చేస్తుంది**

**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**సూర్యగోదావరిఖని:**

సింగరేణి సంస్థలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని, నిన్న మొన్నటి వరకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న శ్రీధర్ సంస్థను దోపిడీ చేశారంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు శనివారం ఇక్కడ ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలు సుదీర్ఘ కాలం పాటు సీఅండ్ఎండిగా పనిచేసిన శ్రీధర్ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ వేలకోట్ల రూపాయలను దోచి పెట్టారంటూ వివరించారు. శ్రీధర్ హాయంలో జరిగిన దోపిడి పై న్యాయ విచారణ చేపట్టాలంటే ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాసిందని, కనిపించకుండా నియంతృత్వ పాలన కొనసాగించిందని, ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్ప చేసిందని అందుకే



ప్రజలు ఎన్నికల్లో ఓడిస్తూ తీర్పు నిచ్చారని, ఇప్పటికైనా ఆ పార్టీ బుద్ధి తెచ్చుకొని నిర్మాణాత్మ కంగా ప్రజలకు దగ్గరై పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓడిపోయి బతికిపోయాడని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ గా ఉండడంతో ఏం చేయలేని పరిస్థితిలో ఉందని, రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా లేరని, ఏ రంగం చూసిన వారి పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాలని చూస్తోందని, ఇదే జరుగుతే తెలంగాణ ప్రజలు ప్రమాదంలోకి నెట్టివేయబడతారని అన్నారు. బిజెపి పార్టీ కేవలం హిందూ, ముస్లిం, రిజర్వేషన్ లకు సంబంధించిన అంశాలు మాత్రమే ఎన్నికల సమయంలో ప్రస్తావించడం జరిగిందని, ఇది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమైనప్పటికీ వారి పూకడలో ఏమాత్రం మార్పు రాలేదని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగానికి భిన్నంగా వ్యవహరించే బిజెపి పార్టీ తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి స్వేచ్ఛ, స్వాతంత్రాలను పూర్తిగా హరించి వేసే ప్రమాదం ఉందని, ఆ పార్టీ పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో మద్దతు ఇవ్వడం ద్వారానే వారు ప్రభుత్వ ఏర్పాటు చేశారనే వాస్తవ విషయాన్ని మరవకుండా, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ ఆ ఆకాంక్షలను నెరవేర్చాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఎమ్మెల్యే కూనంనేని ప్రకటించారు.ఇంకా ఈ మీడియా సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు ఎల్.ప్రకాశ్, వై.వి.రావు, ఎల్ల, కె.స్వామి, ఆరెల్లి పోషం, కన్నం లక్ష్మి నారాయణ, కె.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత బీటీ-3 పత్తి విత్తనాలు పట్టుకొన్న సీపీ టాస్క్ ఫోర్స్ పోలీసులు

**-రూ.15 లక్షలు విలువ చేసే విత్తనాలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య గోదావరిఖని**

రైతులు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాల బారిన పడి నష్టపోకుండా రైతుకు అండగా నిలవడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సీపీ టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ నేన్నాల్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన కర్నకొండ చంద్రశేఖర్ తన ఇంటి ఆవరణలో నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాలు నిల్వ చేసి అమాయక రైతులకు మాయమాటలు చెప్పి



అమ్ముతున్నడనే నమ్మదగిన సమాచారం మేరకు సీపీ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బందితో కలిసి ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా సుమారు రూ.15,00,000 విలువైన 5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బీటీ-3 విత్తనాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బైంసా ప్రాంతానికి చెందిన రజాక్, మందమర్రి కి చెందిన జానీ అనేవారి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిననని అట్టి పత్తి విత్తనాలను సొల్లు పెద్దయ్య అలియాస్ సురేష్ అక్రమంగా రవాణా చేసి తనకు అందజేసినట్లు ఆ ఇంటి యజమాని చంద్రశేఖర్ తెలిపినట్లు చెప్పారు. అమాయక రైతులకు పత్తి విత్తనాలు అమ్మే సమయంలో తమ పోలీసులు దాడులు చేసి అట్టి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని, ఇకపై ఎవరైనా రైతులను మోసం చేయాలని చూస్తే చట్టపరిధిలో కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఇట్టి నిషేధిత పత్తి విత్తనాలకు సంబంధించిన కేసులో సూరం దిలీప్, కల్లూరి వెంకటేశం కూడా భాగస్వాములని తేలడంతో ఇటి వ్యక్తులపై అండర్ సెక్షన్ 420 రీడ్ విత్ 34 ఐపీసీ, సెక్షన్-19 ఆఫ్ సీడ్స్ యాక్ట్, సెక్షన్ 15(1) పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా తెలిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మినా,రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు

**-నకిలీ విత్తనాల నియంత్రణకు పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు.**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయం, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాల ద్వారా ఆకస్మిక తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిరిసిల్ల పట్టణం పెద్ద బజార్ లోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి పోలీస్,వ్య వసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరిగిందిన్నారు.గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మినా వారిపై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. రాబోయే నెల రోజులు చాలా కీలకమని, జిల్లాలో ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు పై ఉంటుందన్నారు.,జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అరికట్టడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.



రైతులు దుకాణాల నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పు డు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాల ని ఎస్పీ కోరారు.ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

# మందుబాబులకు అడ్డాగా పశువైద్యశాల.....!

**- భవనం,ప్రహరి గోడ నిర్మాణానికి రూ.11లక్షల నిధులు**

**- ప్రహరీగోడ నిర్మించి... గేటు పెట్టడం మరిచారు...?**

**- పట్టించుకోని అధికారులు...**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం లోని పశువైద్యశాల మందుబాబు లకు అడ్డాగా మారింది. పశు వైద్యశాల అసాంఘిక కార్యకలాపా లకు నెలవుగా మారింది. రాత్రి అయితే చాలు మందు బాబులకు మద్యం దుఖానంల మార్చేస్తున్నారు.ఏక్కడ చూసిన మందు సీసాలే దర్శనమిస్తున్నాయి. ఈ తతంగమంతా చాలా రోజుల నుంచి నడుస్తున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. మందు తాగడమే కాకుండా ఖాళీ సీసాలను పగలగొట్టి చిందరవందరగా చేస్తున్నారు. పశు వైద్యశాలకు భవనం, ప్రహరీ గోడ కొరకు రూ.11 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. నెలలు గడుస్తున్నా భవన నిర్మాణ పనులు ప్రారంభించలేదు.కాంట్రాక్టర్ పహరి గోడ నిర్మించి, గేటు పెట్టడం మరిచారు. పశు వైద్యశాలకు గేటు పెట్టకపోవడంతో మందుబాబులు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలకు గేటు ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సూర్య కథనానికి కదిలిన యంత్రాంగం

**- ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు.**

**సూర్య, రాయికల్**



సూర్య దినపత్రికలో మే 30న "పచ్చిరొ ట్ట ఎరువుల కోసం రైతుల పడిగాపు లు", విత్తనాలను బ్లాక్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా ఎరువుల వ్యా పారులు" అనే శీర్షికన వార్త ప్రచురితం కాగ, ఇట్టి కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు శనివారం రాయికల్ మండల రెవెన్యూ,పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాల లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు రికార్డులను తనిఖీ చేసి,దుకాణాలలో నిలువ ఉన్న ఎరువులను,మందులను,విత్తనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారా లేదా అని సమాచారాన్ని తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకొని, దుకాణాలను నిర్వహించాలని,లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.ఇట్టి తనిఖీలలో రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యుం, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ పెద్ద జయంతి వేడుకల్లో ఆది

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, హనుమాన్ పెద్ద జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో గల భక్తాంజనేయ స్వామి,వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలోని ఆలయంలో శనివారం ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ ఆంజనేయ స్వామిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప్పుగడ్డ అభ్యుదయ సంఘం అధ్యక్షులు దైత కుమార్ తో పాటుగా తదితర సభ్యులు,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్,సగ్గు పద్మ, వస్తాదు కృష్ణ,కూర దేవయ్య, కోయల్ కార్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -మంథని జేఎన్టీయూ కళాశాలలో కౌంటింగ్ హాళ్లను పరిశీలన

## -పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు.శనివారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి లోని సెంటినరీ కాలనీ లో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను అదనపు కలెక్టర్ లు జే. అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పరిశీలించి కౌంటింగ్



ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ జేఎన్టీయూ మంథని కళాశాలలోని కౌంటింగ్ హాళ్లను, స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద బ్యారికేడ్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఎన్నికల ఏజెంట్లు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక ఎంట్రెన్స్ ఉండేవిధంగా చూడాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, పాసులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోపలికి అనుమతించాలని అన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ కు వేసిన సీల్ ను కలెక్టర్ పరిశీలించారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### ఈనెల 8న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను

## సద్వినియోగం చేసుకోండి :జిల్లా జడ్జి ప్రేమలత

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 8న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కేసుల్ని పరిష్కరించుకోవచ్చని,తద్వారా సమయం డబ్బు వృధా కాకుండా ఉంటుందని సిరిసిల్ల జిల్లా జడ్జి ప్రేమలత తెలిపారు. సిరిసిల్ల కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా జడ్జి ప్రేమలత మాట్లాడుతూ ఈనెల 8న మెగా లోక్ అదాలత్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించుకొనడానికి ఇది మంచి వేదికని అన్నారు. రాజీమార్గం ద్వారా సమస్యను పరిష్కరించుకుంటే డబ్బుతో పాటు సమయం వృధా కాకుండా ఉంటుందని,జిల్లా వ్యాప్తంగా సుమారు 500 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రతి కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రేమలత కోరారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్,లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా శనివారం మండలంలోని . ఉండేడా గ్రామంలో ప్రశాంత్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ముంజంపల్లి ,మారేడుపల్లి, సూరారం, పాత గూడూర్, రాజారాంపల్లి, ఎండపల్లి, అంబర్పేట, కొత్తపేట, గుడిసెల పేట, శానబండ, గుల్లకోట పడకల్, చర్లపల్లి, కొండాపూర్ , శానబండ గ్రామాల్లో ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గుడి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని ఆదర్శనగర్ శివాలయం శ్రీ రాజరాజేశ్వర శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవం ఆలయ కమిటీ గౌరవ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ కార్పొరేటర్ , వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు పూజారి విశ్వవతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహాభిషేకం కార్యక్రమం అనంతరం మామిడిపండ్ల అభిషేకం కార్యక్రమం నిర్వహించడం అయింది .ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. .ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య కార్యదర్శులు భూమిరెడ్డి ఓం మల్లయ్య రమణ మనోహర్ మహిళా కమిటీ సభ్యులుమహిళా కమిటీ సభ్యులు జయలక్ష్మి స్వాతి సుజాత శ్రీ వేణి లత వినోద సరిత వీణ రమ భారతి సుజాత తదితర కమిటీ దంపతులు అందరూ పాల్గొన్నారు.

## సిరిసిల్లలో హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బి వై నగర్,పెద్ద బజార్,వెంకంపేట,విద్యానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం ఉదయం నుంచి ఆలయంలో హనుమాన్ విగ్రహాలను పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల సమక్షంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరికొయ్యలకు నిప్పు...చెలరేగిన మంటలు

- పశుగ్రాసం,మోటార్ పైపులు,ఎడ్లబండి దగ్ధం
- మంటలు ఆర్పే ప్రయత్నంలో రైతుకు గాయాలు

**సూర్యకోనరావుపేట**

వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి పశుగ్రాసం,మోటార్ పైపులు, ఎడ్ల బండి దగ్ధమవడంతో పాటు మంటలు ఆర్పే ప్రయత్నంలో రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన జవాజి మల్లయ్య అనే రైతు శనివారం సాయంత్రం తన పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఫైర్ ఇంజన్ తో సిబ్బంది మంటలను ఆర్పారు. అప్పటికే గడ్డి కట్టలు, మోటార్ పైపులు, ఎడ్లబండి అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో రైతు సుమారు రూ.లక్ష వరకు నష్టం జరిగింది.తీవ్రంగా గాయపడిన మల్లయ్యను వేములవాడ ప్రైవేట్ హాస్పటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్యరాయికల్**



మండలంలోని కుమ్మరిపల్లి,భూపతిపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. కుమ్మరి పల్లె గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన సింగిల్విండో డైరెక్టర్ అంబాల ప్రతాపరెడ్డి పశువుల షెడ్డు పశుగ్రాసం అగ్ని ప్రమాదానికి గురవ్వగా,వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే భూపతిపూర్ గ్రామంలో రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ కటకం సులోచన రాజేశం తండ్రి రాజనర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మండల నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, మండల నాయకులు మంద రమేష్,ప్రసాద్,జగదీశ్వర్ రెడ్డి,రవీందర్,ఆరే శ్రీను, తలారి రాజేష్,లక్ష్మీపతిరావు,భూమన్న,తిరుపతి బత్తిని నాగరాజ్, రాజీవ్, భూపతిపూర్ తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,యూత్ నాయకులు సాగర్, విష్ణు,హరీష్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు..

**సూర్య బోయిన్పల్లి**



అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని హైదరాబాద్ కి విచ్చేసిన రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌కి స్వాగతం పలికిన బోయినపల్లి మండలం జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగుల వంశీ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సర్వం సన్నద్ధం

### -ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించబోయే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఉదయం 9 గంటల కు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయం తి జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు.ఈ సందర్భంగా శనివారం సాయంత్రం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది అందరూ వేడుకలకు హాజరు కావాలని అన్నారు. వేడుకలు సజావుగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు వేణు ఉన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్తచెరువు వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ కరాటేలో శిక్షణ పొందిన 60 విద్యార్థులకు ఎస్పీ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం శిక్షణ ఇచ్చిన కోచ్ లు సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్, ఏం తిరుపతి,కె.రాజశేఖర్ ,పి.ఈ .టి. నవీన్ లను జిల్లా ఎస్పీ అభినందించి, ఘనంగా సన్మానించారు. శిక్షణా శిబిరాలను పర్యవేక్షించి, సలహాలు,సూచనలను డిఎస్పి నాగేంద్ర చారి సూచించారు.సీఐ వీరప్రసాద్ కు,శిక్షణ శిబిరానికి ఇంచార్జిగా వహించిన ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కు శిక్షణ పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ పునర్ ప్రతిష్ట ఆరో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వందల చరిత్ర కలిగిన శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ పునర్ ప్రతిష్ట మహోత్సవం చేపట్టి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది.వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలిరాగా వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## బీసీ నేత పర్శ హన్మాండ్ల జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తున్న బీసీ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను సిరిసిల్లలో బీసీ సంఘాలు ఘనంగా నిర్వహించాయి.బీసీల కుల గణన కోసం అనుక్షణం తపిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వీరవేణి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బీసీల హక్కుల కోసం వారికి రావాల్సిన రిజర్వేషన్ల కల్పన కోసం అనుక్షణం తపిస్తున్న పర్శ హన్మాండ్లు మునుముందు ఎన్నో పదవులు చేపట్టాలని కోరారు.బీసీల హక్కుల కోసం కేంద్ర రాష్ట్రంలో అనుక్షణం పోరాడుతూ బీసీలందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. నాయకులు వీరవేని మల్లేశ్ యాదవ్, తడుక కమలాకర్,ప్రసాద్,శ్రీకాంత్, తిరుపతి,శ్రీనివాస్,శ్రీధర్ పాల్గొన్నారు,

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఆంజనేయస్వామి పెద్ద జయంతిని పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంలోని ఆంజనేయ విగ్రహం వద్ద, పట్టణ శివారులోని రంగనాయ కుల గుట్ట వద్ద గల పాటి మీద ఆంజనేయ స్వామి దేవాలయాల్లో వేద పండితులు సాంప్రదాయబ ద్ధంగా శాస్త్రృత్తంగా వైభవంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని దేవాలయాలను చలువ పందిర్లు వేసి అందంగా అలంకరింపజే శారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అంజన్న మాల ధారణ చేసుకున్న స్వాములు విగ్రహాన్ని నిలబెట్టి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు దేవాలయంలోని గర్భగుడిలో ఉన్న ఆంజనేయ విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరింపజే శారు. జయంతిని పురస్కరించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ భజన మండలి వారు ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.





**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.....**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పాటిమీ ద ఆంజనేయ స్వామి దేవాలయంకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాతకు సహిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను శాలువాతో సత్కరించారు.

**- ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రణవ్ బాబు....**

పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో స్వామివారికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజన్న భక్తులు ఏర్పాటు చేసిన ఆంజనేయ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, భూసారపు బాపురావు, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరు కిరణ్, తాళ్లపల్లి రమేష్, కాజీపేట శ్రీనివాస్, శ్రీనివాస్ పటేల్, సందమల్ల బాబు, గోస్కుల రాజ్ కుమార్, మిడిదొడ్డి రాజు, వేద పండితులు తిరునగరి తిరుమలేష్, కుర్జీ ప్రదీప్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్థంకర్ మహావీర్ యూనివర్సిటీ లో అడ్మిషన్స్ ప్రారంభం

**సూర్య చిగురుమామిడి**



యూనివర్సిటీ ( ఢిల్లీ)లో విద్యార్థుల కు మెరుగైన విద్యా అందిస్తున్నామని సౌత్ ఇండియా ప్రతినిధులు చింత ల భరత్ రెడ్డి తెలిపారు.ఇంజ నీరింగ్ బిఎస్సి అగ్రికల్చర్ బీఎస్సీ ఫోరెన్సిక్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని,పర్సంటేజ్ బాగున్న వారికి ప్రత్యేకమైన స్కాలర్షిప్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ కి ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గల విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని కోరారు.పూర్తి వివరాలకు 7338407991,9154097528 ఈ నెంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



హనుమాన్ జయంతిని పురస్కరిం చుకుని జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయమే స్వామికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం చేసే సమయంలో రాముని భజన, రామ నామ స్మరణతో భక్తులు తన్మయత్వం పొందారు. జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇరుముడి కట్టుకొని హనుమాన్ మాల ధారణ స్వాములు విరమణకు బయలుదేరారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా గుజ్జ రాజశేఖర్ రావు - సునీత దంపతులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దుగ్గినాల రవీందర్, వైస్ చైర్మన్ తిరుపతి రావు, కోశాధికారి రాజు, కమిటీ సభ్యులు ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, రవీందర్ రావు, మహేందర్, కిరణ్, సంపత్ రావు, రాజశేఖర్, వెంగళ రావు, రాజు, రంజిత్ కుమార్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మేరకు ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలియజేస్తూ అదే కొనసాగింపుగా, ప్రభుత్వం DSC- 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది, ఈ మేరకు జూలై, 2024 నెలలో పరీక్ష నిర్వహించనుంది.తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, తెలంగాణ ప్రభుత్వం ఔత్సాహిక ఎస్సీ విద్యార్థులకు రెండు నెలల ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుందని మరియు వారు DSC-2024కి హాజరవుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువస్తూ గత నెల 31-05-2024న వరకు రెండు నెలల గడువు ముగియనుండగా ఈ విషయంలో, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లోని అనేక మంది ఎస్సీ నిరుద్యోగ యువకులు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సంప్రదించి, DSC-2024



పరీక్ష 17-07-2024 నుండి జరగాల్సి ఉంది కాబట్టి అలాంటి కోచింగ్ వ్యవధిని మరో నెల రోజులు పొడిగించేలా చూడమని అభ్యర్థించా రు. 30-07-2024 పరీక్షలో సబ్జెక్టులను తీవ్రం గా, న్యాయంగా కొనసాగించడంలో ఇది వారికి ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు.ఇట్టి విషయమై మానవతా దృక్పథంతో నిరుద్యోగ యువతకు తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ద్వారా ఉపాధి పొందాలని ఆకాంక్షిస్తున్న పెద్ద సంఖ్యలో గల ఎస్సీ ఉద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, DSC-2024 కోసం తెలంగాణ SC స్టడీ సర్కిల్‌లలోని జగిత్యాల, కరీంనగర్ జిల్లాలలో ఉచిత కోచింగ్ వ్యవధిని మరో నెల రోజులు పొడిగించాలని నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని వారి నివాసంలో నేరుగా కలిసి ఇట్టి విషయమై వినతి పత్రం ద్వారా అభ్యర్థించగా సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి గారు నెల రోజులపాటు ఉచిత శిక్షణ నిర్వహించేలా ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేయడం జరిగింది. విద్యార్థి యువత సమస్యలపై తక్షణమే స్పందించిన మల్లు భట్టి విక్రమార్క కి నిరుద్యోగ యువత పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పేర్కొనడం జరిగింది.

# మానకొండూరు అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు: కొంద్ర సురేష్**

**సూర్య మానకొండూర్**



ఈనెల 6వ తేదీన మానకొండూర్ చెరువు కట్టపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నాయకుల సవాలను స్వీకరిస్తున్నట్లు కాంగ్రెస్ యువజన నాయకులు తెలియచెప్పారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంద్ర సురేష్ ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొంద్ర సురేష్, బుర్ర శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల పాలనలో అభివృద్ధిని చూసి ఓర్వలేక బురద జల్లాలనే నెపంతో బిఆర్ఎస్ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ పై విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే పేరు చెడగొట్టడానికి తప్పుడు ఆడియోలు సృష్టించి కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తున్నారని వారు మండిపడ్డారు. అన్నారం నుండి మానకొండూరు వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేస్తే కానీ రోడ్డు వేయడానికి సోయి రాలేదని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ దయతో ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ అవకాశం రాలేదని, కేంద్ర, రాష్ట్రాలలో అధికారంలో ఉండి అసెంబ్లీ స్థానాల విభజన లో భాగంగా మానకొండూరు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడిందని దాని ద్వారానే మీ రసమయి ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిందన్నారు. మరోసారి కాంగ్రెస్ నాయకుల పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేలేదని న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బుర్ర శ్రీకాంత్ గౌడ్, కనుకుంట్ల అజయ్ మాతంగి సహదేవ్, నల్లాల శ్రీనివాస్, వంగల మనోహర్, రాపాక సుభాష్, కనకం రాకేష్, నాగరాజు, అచ్చుత్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

# థల్ సైనిక్ ఇంటర్ బెటాలియన్ పోటీలలో పారమిత ఎన్. సి. సి కేడేట్ల ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న సి. హెచ్. సాయి వీక్షిత్ పటేల్, రాచమల్ల త్రిదేవ్, దుగ్గ సాహిత్ జూన్ 1 నుండి 10 వ తేదీ వరకు పదిరోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని గజ్వేల్ లో జరుగనున్న థల్ సైనిక్ గ్రూప్ ఫైరింగ్ పోటీలకు అర్హత సాధించారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఇటీవల ఎన్ సి సి 9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ వారి ఆద్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించిన బెటాలియన్ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు . తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి యూనిట్ లోని గజ్వేల్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఇంటర్ గ్రూప్ ఫైరింగ్ పోటీలలో ఎన్ సి సి 9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ తరపున ఫైరింగ్ విభాగంలో పారమిత పాఠశాలకు చెందిన 9 వ తరగతి చదువుతున్న ముగ్గురు NCC కాడెట్స్ ప్రాతినిథ్యం వహించ నున్నారు.ఈ సంధర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కాడెట్ లను పారమిత పాఠశాలల



అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినంధించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, రమణ, యు. వి.యం. ప్రసాద్, హనుమంతరావు, , ప్రధానోపాద్యాయులు బాలాజి, ప్రశాంత్, కవిత, 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి కమాండింగ్ ఆఫీసర్ డానియల్ లాట్జమ్, ఎన్ సి సి ఆఫీసర్ ప్రశాంత్, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, సమన్వయ కర్తలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయం తోపాటు పట్టణంలోని పలు హనుమాన్ దేవాలయాలలో అలాగే కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకీ న్ పూర్ లో పంచముఖ హనుమాన్ దేవాలయంలో జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాభిషేకాలు చేసి పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో భ్రమరాంబిక సేవాదళ్ ఆధ్వర్యంలో మహిళలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.